శంభో మహాదేవ

ఆదాయం : 08 | వ్యయం: 08

# రాశిఫలాలు

గౌరవం: 07 | అగౌరవం: 02

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**మకరరాశి -** మకరరాశి వారికి ఈ సంవత్సరము అనుకూలంగా ఉంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థికంగా బాగుంటుంది. వివాహాది శుభకార్యాలు పూర్తి అవుతాయి. ఉన్నత ఉద్యోగం లభిస్తుంది. స్థిరచరాస్తులు వృద్ధి చెందుతాయి. సంతానపరంగా చిక్కులు ఏర్పడిన వాటిని అధిరోహించగలుగుతారు. గురుడు చతుర్థ పంచమ స్థాన సంచారం, రాహువు, లాభస్థాన దశమ స్థాన సంచారం, కేతువు పంచమ, చతుర్థ స్థాన సంచారం శని దశమ స్థాన సంచారం, సూర్యచంద్ర గ్రహణాలు, గురు,శుక్ర మౌఢ్యములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. నూతన గృహం గాని, స్థలంగానీ, స్థలం గానీ కొనుగోలు చేస్తారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు బాగా రాణిస్తారు. మెరిట్ మార్కులు సాధిస్తారు. ప్రభుత్వపరంగా రావాల్సిన ఉత్తర్వులు కాస్త ఆలస్యంగా అయినా చేతికి అందుతాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో మంచి పేరు వస్తుంది. మీ మీద ఆధారపడ్డ అనేకమందికి న్యాయం చేస్తారు. ఆదుకుంటారు. అనుకూలమైన శనిగ్రహ ప్రభావం వల్ల ఏ పని చేపట్టినా తిరుగులేక ఉంటుంది. ప్రజాకర్షణ ఏర్పడుతుంది. భాగస్వామ్య వ్యాపారాలలో మీ పలుకుబడు ఉపయోగించి మంచి లాభాలు పొందగలుగుతారు. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. సమాజంలో స్త్రీల వల్ల కొన్ని ఉపయోగాలు ఏర్పడతాయి. చాలా మంది మీ పట్ల నమ్మిక కలిగి వాళ్ళ సమస్యలు చెప్పుకుంటారు. వాళ్ళ సమస్య పరిష్కరించి స్త్రీల దగ్గర ఒక నమ్మికను ఏర్పరచుకోగలుగుతారు. సంవత్సర ద్వితీయార్థంలో రెండు నెలలు వృత్తి–ఉద్యోగాల పరంగా సంతృప్తి ఉండదు. సాంకేతికపరమైన విద్యారంగంలో రాణిస్తారు. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి. సంతానపరమైన విషయాలు సజావుగా ఉన్నప్పటికీ జ్యేష్ఠ కుమార్తె (లేక) జ్యేష్ఠ కుమారుడి విషయంలో సమస్యలు ఏర్పడతాయి. నూతన భాగస్వాములతో కలిసి కొత్త వ్యాపారం ప్రారంభిస్తారు. వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగానే ఉంటాయి. భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో చిక్కులు వస్తాయి. ఉద్యోగంలో స్థాన చలనం తప్పక పోవచ్చు అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకోగలుగుతారు. కుటుంబంలో బంధువులలో ఏకాభిప్రాయం సాధించి సమస్యలను పరిష్కరించగలుగు తారు. శుభకార్యాలు చేస్తారు. దురభ్యాసాలు కలిగి క్రమశిక్షణ లేని మీ సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి.

ఇసుక నుండి తైలం తీయవచ్చు, ఇష్టం లేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్లకాని పని గ్రహిస్తారు. కఠిన నిర్ణయాలు తీసుకోవల్సి వస్తుంది. కొంత కాలం రక్తసంబంధీకులతో విభేదాలు చోటు చేసుకుంటాయి. కంటికి, కాళ్ళకు, సంబంధించి ఆరోగ్యపరమైన సమస్యలు రావచ్చు. మనో నిగ్రహంతో కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని ఓ గాడిలో పెడతారు. సంవత్సర ద్వితీయార్థంలో వెన్ను నొప్పి బాధిస్తుంది. వివాదాలకు, తగాదాలకు దూరంగా ఉండాలని మీరు భావించిన కాలం అందుకు సహకరించదు. మీ మీద వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా త్రిప్పికొడతారు. విదేశీయాన సంబంధమైన

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

విషయాలు విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, వ్యాపారాలు గ్రీన్‌కార్డు మొదలైనవి అనుకూలిస్తాయి. సమాజంలో గుడ్‌విల్ పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఆత్మీయులతో విరోధాలు, నమ్మక ద్రోహం చేసే మిత్రవర్గం, నిర్ణయాలు చెప్పలేని అధికారులు న్యాయం, ధర్మం మీదాకా వచ్చేటప్పటికీ కుంటుపడటం కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలలో వచ్చే లాభాలు మీకు పూర్తిగా అందకపోవడం మీ శిష్యులు అనుచరులు మంచి అవకాశాలు దక్కించుకొని స్థిరపడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగంలో బదిలీ మీ అభీష్టానికి వ్యతిరేకంగా జరగదు. కీలకమైన బాధ్యతలను స్వీకరిస్తారు. మీ ప్రాధాన్యత ఎంతమాత్రం తగ్గదు. ప్రత్యామ్నాయ పరిస్థితులలో చాలా మందికి మీరే దిక్కు అవుతారు. పని చేసే సామర్థ్యం, నేర్పరితనం ఇవి మిమ్ములను నిలబెడతాయి. అంతేగాని మీ మీద అభిమానం మాత్రం కాదు. కుటుంబంలో కలహాలు, అభివృద్ధికి అడ్డుగా నిలుస్తాయి. మీ పరపతి వల్ల మీ వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వపరమైన స్కీమ్‌ల ద్వారా లబ్ధి చేకూరుతుంది. అయిన వాళ్ళ విషయంలో అతి జోక్యం చేసుకుంటారు. అందుకు తగిన మంచి ఫలితాలు వస్తాయి. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. కొన్ని అవకాశాలు చేతిలో ఉండీ ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థికపరమైన మినహాయింపులు ఇన్‌కంటాక్స్‌కు సంబంధించిన ఇబ్బందులు తొలగిపోతాయి. అందరినీ కలుపుకొని సమిష్ఠి ప్రయోజనాల కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందువల్ల కీర్తి లభిస్తుంది. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరీకి గురి అయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సంతానానికి సంబంధించిన విద్యా విషయాలలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఇందుకు సంబంధించి ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అడిగీ అడక్కుండానే అప్పులు లభిస్తాయి. గతంలో మీ ప్రతిష్ఠను దెబ్బతీసిన వాళ్ళను ఇబ్బంది పెట్టడానికి అనుకోకుండా అవకాశం వస్తుంది. ఆర్ట్ గ్యాలరీలు, బ్యూటీపార్లర్స్ అలంకార సంబంధిత వ్యాపారాలు లాభిస్తాయి. విలాసవంతమైన జీవితానికి ఎంతదూరంగా ఉంటే అంతమంచిది. వస్త్ర వ్యాపారం చేసే వారికి ప్రతికూల కాలం. మీ పరిధిలో లేని పనులు చేసి పెట్టమని ఒత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్యగా మారుతుంది. చేసిన పొరపాటు మళ్ళీ చేయరాదని నిర్ణయించుకుంటారు. చెప్పుడు మాటలు నమ్మవద్దు. ప్రత్యక్షపర్యవేక్షణ ద్వారా నిజాలు నిర్ధారించుకొండి మీకు మేలు జరుగుతుంది. అపార్థాలు, అపోహలకు దూరంగా వాస్తవాలు గ్రహించడానికి ప్రయత్నించండి, మీకు మేలు జరుగుతుంది. ప్రింటింగ్, వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ లాభిస్తాయి. దురభ్యాసాలు ఉన్నవారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి భంగపడతారు. మీరు ఎంత ధర్మంగా వ్యవహరించినా ఏదో ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా మీపై ముద్ర పడుతుంది. అన్నింటికీ కాలమే! సమాధానం చెబుతుంది. కాలక్రమంలో ఏర్పడుతున్న మార్పులు మీ ఆలోచనా విధానం పైన ప్రభావం చూపుతాయి. అబద్ధాలు చెప్పి ఎదుటివారిని నమ్మించలేని వ్యక్తులు వ్యర్థులు అని కాలం నిర్ణయిస్తుంది. ఎక్కడ చెప్పవలసిన మాటలను అక్కడ చెప్పి లౌక్యంగా విధులు నిర్వహించుకోవడమే సమాజ ప్రవృత్తిగా భావిస్తారు. ఆ విధంగా ప్రవర్తించక పోతే పాము పడగనీడలోనైనా సురక్షితంగా ఉండవచ్చుగాని, ఈ మోసపూరిత సమాజంలో బ్రతకలేమని గ్రహిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే లొంగి ఉండటం మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేయడం మీకు చేతకాదని చేల్చి చెప్పేస్తారు. ఆత్మగౌరవం లేని వ్యక్తుల సాయం అక్కర్లేదని తెగదెంపులు చేసుకుంటారు. కృషిని నమ్ముకుంటారు. భగవంతున్ని కూడా కోరికలు అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. మీ కృషి వ్యర్థం కాదన్న సంగతి చాలా సందర్భాలలో ఋజువు

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

అవుతుంది. రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్త వహించండి. అనుబంధాలకు, బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. అతికష్టం మీద ముఖ్యమైన తప్పిదాలలో మీ తప్పులేదని మాత్రం ఋజువు అవుతుంది. మీ స్థానానికి సరిసమానంగా కొంతమంది చేరుకుంటారు. ఇది మీకు ఈర్ష్య కలిగించే అంశంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే చెడుకూడా మంచిగా మారుతుందని ఋజువు అవుతుంది. పంతాలకు, పట్టింపులకు పోకుండా చర్చలతో చాలా సమస్యలు పరిష్కరించుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ప్రభుత్వపరంగా చిక్కులు రావచ్చు. పన్నులు వసూలు చేసే అధికారులు వ్యక్తిగత ద్వేషం పెంచుకుంటారు. అయితే మీ పోరాట పటిమ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, బిల్స్‌ను సానుకూల పరచుకోగలుగుతారు. వినూత్నమైన కార్యక్రమాలు, సరికొత్త వ్యాపారాలు చేసే వారు మీకు సన్నిహితం అవుతారు. మిమ్ములను భాగస్వాములుగా చేరమని ఒత్తిడి చేస్తారు. అనుభవం లేని రంగాలలో కొత్తవారిని నమ్మి వ్యాపారంలోకి దిగుతారు. కార్యాలయంలో మీ పరపతి పెరుగుతుంది. అయినా సాధారణ ఫలితాలు మాత్రమే సాధిస్తారు. విదేశీయాన ప్రయత్నాలు ఊహించిన సమయం కన్నా ముందే అనుకూలిస్తాయి. అయితే వాటిని సరైన సమయంలో ఉపయోగించుకోలేరు. గణాంకాలలో కొన్ని లోపాలను అడ్డుపెట్టుకొని మీకు సంబంధం లేకపోయిన మీపైన నిందలు వేస్తారు. చెల్లించిన ధనం చెల్లిచలేదని తీసుకోని ధనం తీసుకున్నారని మొదలైన నిందలు మానసిక అశాంతికి కారణం అవుతాయి. నిత్యం నాగసింధూరం ధరించండి. గ్రహణ ప్రభావం వల్ల చెడు జరగకుండా శివాలయంలో సర్పసూక్త సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. విలువైన వస్తువులకు ఇన్సూరెన్స్ చేయడం మరవద్దు. కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. వివాదాస్పదమైన ఆర్థిక లావాదేవీల జోలికి వెళ్ళవద్దు. మీరు చేసే పనులకు, మాటలకు వక్ర అర్థాలు వస్తాయి. ఇరుగుపొరుగువారితో మంచి స్థితి సాధించినా సుఖపడటానికి కొంత సమయం పడుతుందని గ్రహిస్తారు. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణంగా తగాదాలు పెట్టుకొని, నోరుజారి పరువు తీసుకొని బజారుకెక్కి ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణం అవుతాయితీ. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నవని అందరికీ అర్థం అవుతుంది. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ఊహలు, వాస్తవానికి ఉన్న తేడా ఆశ్చర్యం కలిగిస్తుంది. మీపై అధికారుల ఆంతరంగిక రహస్యాలు మీకు తెలుస్తాయి. విదేశాల నుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయం పట్ల స్నేహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పిన వినని మొండివాళ్ళు మీ మాట వినడం పట్ల బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. మీ పై అధికారుల ఆంతరంగిక రహస్యాలు మీకు తెలుస్తాయి. విదేశాల నుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయం పట్ల స్నేహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట వినడం పట్ల బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. అది అసూయకు దారి తీస్తుంది. మీపై వచ్చిన పిటిషన్స్, విచారణలు ఏవీ ప్రభావం చూపవు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు అన్ని విషయాలలో జాగ్రత్త వహించండి. గొప్ప కార్యక్రమాలకు శ్రమించి ఒంటరిగా అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నత స్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు, మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. కళాసాంస్కృతిక వ్యవహారాలలో క్రీడలలో ప్రాంతీయ రాజకీయాలు మీకు కోపం, నిరాశ కలిగిస్తాయి. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు హరించుకుపోతున్నాయన్న భావన మీకు కలుగుతుంది. మీ వ్యాపారాలకు సంబంధించిన విషయాలు,

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల విమర్శలు చోటుచేసుకుంటాయి. కుటుంబ విషయాలు నిర్లక్ష్యం చేయరు. అన్నీ మీ పర్యవేక్షణలో జరుగుతాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి దొర్లిన ఒక పొరపాటును రహస్యంగా చక్కబెడతారు. మిత్రుల సహకారం, ప్రోత్సాహం వల్ల మీలో నిద్రాణమైన ప్రతిభా పాటవాలు వెలికి చూస్తాయి. ఇది మీకు మానసికంగా ఎంతో ఉత్సాహం కలిగించే అంశము, మీ మనోభావాలు బయటపడకుండా ఇతరుల అభిప్రాయలు తెలుసుకునే ప్రయత్నాలు చేస్తారు. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయవర్గం ఆకస్మికంగా రావడం జరుగుతుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం రాహుకాల దీపం వెలిగించండి. ఇతరుల ఆంతర్యం తెలియదు. కొన్ని విషయాలు పట్టించుకోకుండా వుంటేనే మనః శాంతి లభిస్తుందని మీరు గ్రహిస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు ధరించండి. మంచిది. ప్రేమ వివాహాలు మీ చలవ వల్ల ఓ దరికి చేరతాయి. ఇష్టదైవానికి సంబంధించిన దీక్షలు చక్కగా పూర్తి చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో అనుకూలమైన ఫలితాలు సాధించడానికి మీ భాగస్వాములు మీతో కలిసి నిజాయితీగా శ్రమిస్తారు. ప్రతి విషయంలో మీ అజాగ్రత్త ఇబ్బందులకు, విమర్శలకు దారితీస్తుంది. అపేక్షలు, ఆప్యాయతలు ధనానికి అమ్ముడుపోతుంటే వెక్కిరించే ప్రపంచాన్ని లెక్కచేయక పంటిబిగువున బాధలు దిగమింగుతూ... **భయంకరమైన లావాను తనలో ఇమిడీకృతం చేసుకున్న అగ్నిపర్వతాన్ని తలపిస్తారు.** ఎంతటి వారైనా ఇటువంటి స్థితి ఏదో ఒకనాడు ఎదుర్కొన్న వారేనని సరిపుచ్చుకుంటారు. మేలు చేసిన మనుషులను దూరంగా పెట్టడం చాలా దురదృష్టకరం మీరు ఎంత సమర్థించుకున్న రూపుమాపలేని అన్యాయం. **ఏరుదాటే దాకా ఏటిమల్లన్న ఏరు దాటాక బోడిమల్లన్న** అనే మీ సంస్కృతి విమర్శలకు దారి తీస్తుంది. ఎ.టి.ఎం కార్డులు, క్రెడిట్ కార్డులు మొదలైన ముఖ్యమైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరము. టి.వి రంగంలో వున్నవారికి మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ఆహార, నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. ప్రభుత్వ రంగంలో పని చేసే వారికి డిప్యుటేషన్ మీద మంచి స్థానం లభిస్తుంది. ఏది ఏమైనా మకరరాశి వారికి ఈ సంవత్సరము అనుకూలంగానే ఉంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. శక్తికంకణం చేతికి ధరించడం మంచిది.

**మకరరాశి స్త్రీలకు ప్రత్యేకం -** మకరరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము అనుకూలంగా ఉంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉన్నత విద్యాయోగం ఉంది. ఉద్యోగము గ్రీన్‌కార్డు లభిస్తాయి. పెద్దవాళ్ళు చెప్పిన మంచి మాటలు వినకపోవడం వల్ల నష్టపోతారు. సంతాన పురోగతి మానసిక ఆనందానికి కారణం అవుతుంది. పిల్లల్ని ఓ దారిలో తెచ్చుకోవడానికి శ్రమించవలసి వస్తుంది. పిల్లల విషయమై జీవితభాగస్వామితో కొన్ని సందర్భాలలో విభేదాలు వస్తాయి. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరము. గైనిక్ ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. పరీక్షలపరంగా మంచి మెరిట్ మార్కులు సాధిస్తారు. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాళ్ళ నచ్చజెప్పి ఓ దారికి తీసుకురావడం కష్టతరం అవుతునిది. ప్రేమ పెళ్ళిళ్ళు, కులాంతర వివాహాలు చర్చనీయాంశము అవుతాయి. మీరు మనోధైర్యంతో కుటుంబ అభివృద్ధే ధ్యేయంగా పరిశ్రమిస్తారు. వ్యాపారపరమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. మీకు రావాల్సిన స్థిర, చరాస్థులు కోర్టు ద్వారా వస్తాయి. ఇతరులు డాక్యుమెంట్స్‌లో చేసినటువంటి మార్పుల వల్ల (మోసం) కొంతవరకు నష్టపోతారు. అయినవాళ్ళ, సన్నిహితులు మీ ప్రయోజనాలకు గండి కొడతారు. సమాజంలో మానవీయకోణాలు స్నేహం, ధర్మం నశించి కేవలం ధన ప్రాతిపదికమీదనే ప్రపంచం నడుస్తుందని

Copyright © 2012 mulugu.com All Rights Reserved

గ్రహిస్తారు. అపాత్రదానం చేయకూడదని గ్రహిస్తారు. ఈ రాశిలో జన్మించిన వారికి ఆకస్మికంగా మంచి సంబంధం కుదురుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. ఉద్యోగపరంగా ప్రమోషన్ వస్తుంది. నమ్మక ద్రోహం ఎదురవుతుంది. మనోధైర్యం వహించండి. సమాజంలో అనాదిగా స్త్రీ మోసపోవడం జరుగుతుందని గ్రహించి సరిపెట్టుకోండి. చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారికి, డిజైనింగ్ చేసే వారికి, ఎంబ్రాయిడరీ వర్క్ చేసే వారికి, బ్యూటీ పార్లర్స్ నడిపే వారికి అనుకూలంగా ఉంది. సీజనల్ వ్యాపారాలు చేసే వారికి కూడా ఈ సంవత్సరము కలిసొస్తుంది. గతించిపోయిన వ్యక్తుల జ్ఞాపకాలు ఎంతగానో బాధిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. అదేవిధంగా కుటుంబంలో ఖర్చు పెరుగుతుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ మనస్సుకు నచ్చిన ఉద్యోగం దొరుకుతుంది. స్వయం కృషితో కొన్ని ముఖ్యకార్యక్రమాలు సాధిస్తారు. మీ పేరు మీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. జీవితంలో ఒక ఆత్మీయుడితో విడిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. కొంతమంది స్త్రీలు అసూయతో చేసిన పనికి మీరు బాధపడవలసి వస్తుంది. రాజకీయరంగంలో ఉన్నవారికి పదవులు లభిస్తాయి. కళా,సాంస్కృతిక రంగాల్లో ఉన్న వారికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు వస్తాయి. బంధువులతో వైరం ఏర్పడుతుంది. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలకు మందులేదని గ్రహిస్తారు. బానిసత్వపు సంప్రదాయాలను ప్రక్కన బెట్టి స్వేచ్ఛ జీవితాన్ని కోరుకుంటారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. దైవాంశ సంభూతులమని చెప్పుకునే వారి మాటలు విని మోసపోతారు. స్వగృహం ఏర్పరచుకోగలుగుతారు. ప్రేమ పునః వివాహాల పై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి వస్తుంది. ప్రేమ వివాహాలు కలిసి రావు. బంధువులు, సహచరులు పెద్దల మనస్సు బాధపడేవిధంగా ప్రవర్తిస్తారు. తులసి మొక్కకు ప్రతిరోజు నీళ్ళు పోయండి మంచి జరుగుతుంది. ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవిపూజ చేయండి. ఇంద్రాణీ రూపు మెడలో ధరించండి. అన్ని విధాలా బాగుంటుంది.

MULUGU.COM

www.mulugu.com
H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748

Copyright © 2012 mulugu.com All Rights Reserved